క్లుప్తంగా

ఆపదలో అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు



కోటాచారికి నగదు అందజేస్తున్న చిన్ననాటి మిత్రులు

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన ఆనెపు కోటాచారి గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. దీంతో మండల కేంద్రంలోని వీవీ హైస్కూల్‌లో 1998– 99 విద్యా సంవత్సరంలో అతనితో పాటు పదవ తరగతి కలిసి చదివిన తోటి స్నేహితులు వైద్య ఖర్చులకు రూ.70వేల నగదు పోగుచేసి ఆదివారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు వాషి, సుధాకర్, గౌస్, అంజి, శ్రీను తదితరులు ఉన్నారు.

దళిత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించబోయే నియోజకవర్గ దళిత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కె.నాగరాజు కోరారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఉత్తమ్ హాజరు అవుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని దళిత సోదర సోదరీమణులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, కౌన్సిలర్ కస్తాల శ్రవణ్, నాయకులు జ్ఞానయ్య, రాములు, దయాకర్, ఎల్.నాగేశ్వరరావు, యోహాన్, బాబురావు, ముక్కంటి, శ్రీనివాస్, రాము, రవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.


తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరిస్తున్న గ్రామపెద్దలు

మునగాల : మండలంలోని నర్సింహాపురం గ్రామ పరిధిలో గల శ్రీకోదండరామస్వామి తిరుకల్యాణ మహోత్సవాలను జయప్రదం చేయాలని గ్రామపెద్దలు కోరారు. ఆదివారం గ్రామంలో తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27 రాత్రి 12గంటలకు స్వామి వారి కల్యాణం, 28న ఉదయం పదిగంటలకు రంగనాథస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఆలయ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబా శేషాచార్యులు, ఉపసర్పంచ్ అల్లి పద్మ, గ్రామపెద్దలు బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, వేమూరి సత్యనారాయణ, అల్లి చినరామయ్య, కేశగాని వెంకన్న, బారి లక్ష్మయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు బాణాల శ్రీను, చెరువుపల్లి పిచ్చయ్య, సాయి పాల్గొన్నారు.

సేవలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ముందంజ



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రావులపల్లి ప్రసాద్ దంపతుల సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత డయాబెటిస్ శిబిరాన్ని ఆ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని అన్నారు. కాగా, ఈ శిబిరంలో 130 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్‌బాబు, వెంకన్న, ఉపాధ్యాయులు గోపి, కృష్ణయ్య, శంకర్, వీర్య, శ్రీనివాస్‌రెడ్డి, రవి, పవన్, సైదులు, వెంకన్న తదితరులు ఉన్నారు.

నాగలక్ష్మికి నివాళి

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని దోరకుంటకు చెందిన చింతకాలయ నాగలక్ష్మి(55) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో రేవూరి వెంకటాచారి, గద్దల వెంకటేశ్వర్లు పత్తిపాక వెంకటేశ్వర్లు, డాక్టర్ జబ్బార్, పాలకి సురేష్, నాగేంద్రబాబు, హనుమంతరావు తదితరులు ఉన్నారు.

భూకబ్జాదారులను సహించేది లేదు

- హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌లో పాదయాత్ర చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గరిడేపల్లి : భూకబ్జాలు చేసే వారిని సహించేది లేదని, వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో భూములు కబ్జాలు చేసిన వారికి శిక్ష తప్పదని హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండలంలోని కుత్బుషాపురం గ్రామంలో పురాతన శ్రీసీతారామలింగేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనోత్సవంలో ఆయన పాల్గొని పూజారి ఇరువంటి చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. అనంతరం గ్రామంలోకాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుంచి కేవీఎన్ ప్రసాద్, పెద్దపోలు సైదులు, సురభి అరవిందు, కారింగుల అరవింద్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, కటికరం రమేష్, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండు రామాంజిగౌడ్, బచ్చలకూరి కృష్ణ, షేక్ చాంద్‌మియా, పరమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే 'గ్యారంటీ'ల అమలు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని పార్టీ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లావుల రాములు, కంబాల శ్రీను, దేవరం మల్లీశ్వరి, జడ శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు యరగాని నాగన్న, సాముల శివారెడ్డి, డీవీ, గెల్లి రవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, అజీజ్‌పాష, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్ సమక్షంలో బీఆర్ఎస్ బూరుగడ్డ వార్డు సభ్యుడు కె.నర్సింహారావు, మైనార్టీ నాయకులు ఎండీ జానిమియా, మెహబూబ్ అలీ, ఎస్కే జానిమియా, ఎ.సాయితో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. అలాగే మేళ్లచెరువు మండలం రేవూరుకు చెందిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు భూతం సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, భూతం భాస్కర్, గుంటిపల్లి నాగేశ్వరరావు వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. మేళ్లచెరువుకు చెందిన బోగాల కొండారెడ్డి, జె.గురుస్వామి, వార్డు సభ్యుడు సర్వయ్య ఆధ్వర్యంలో భూసం రామ సైదులు, దారం నాగరాజు, దారం మట్టయ్య, జైవెంకటేశ, వెంకటరమణ, గంటా రంగా తదితర 150 యాదవ కుటుంబాల వారు ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలి : ఉత్తమ్

మేళ్లచెరువు : పేదల బతుకులు మారాలంటే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని నల్లగొండ ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని నల్లబండగూడెం, మంగళికుంటతండా, కందిబండ, వెల్ల టూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రతి గ్రామంలో మంచి స్పందన ఉందని, తను 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. మేళ్లచెరువు అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదేశ్వరరావు, కొండా వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : రోడ్ షోలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



గరిడేపల్లి : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ చీకట్లే

- కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ తిరిగి మూడవసారి అధికారంలోకి రావాలని, ఇందుకోసం బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని నరసింహులగూడెం, సీతానగరం, విజయరాఘవపురం, జగన్నాథపురం, కృష్ణానగర్, బరాఖత్‌గూడెం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో మల్లయ్యయాదవ్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మితే రాష్ట్రంలో మళ్లీ చీకట్లేనన్నారు. మునగాల మండలంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించిన రాజకీయ నాయకులను ఓడించాలన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా రాజకీయ హత్య లేకుండా బీఆర్ఎస్ పాలన సాగిందన్నారు. మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాల్లో కనీసం ఒక్క పంటకు కూడా నోచుకోని పరిస్థితి ఉండగా నేడు కాళేశ్వరం జలాలతో రెండు పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరని, ఈ ప్రాంతవాసినైన తాను నిత్యం, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటానన్నారు. కోదాడలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. కాగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, పచ్చిపాల వేణుయాదవ్ కందుల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మునగాల : నర్సింహులగూడెంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్



కోదాడ : క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడుతున్న బొల్లం మల్లయ్యయాదవ్



మునగాల : ఎన్నికల ప్రచారంలో మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న మల్లయ్యయాదవ్

క్రీడా సౌకర్యాలను మెరుగు పరుస్తా

కోదాడ : కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తానని కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెం వద్ద ఉన్న మైదానంలో క్రీడాకారులను, మార్నింగ్ వాకింగ్‌కు వచ్చిన వారితో ఆయన మాట్లాడారు. వారితో కలిసి ఆయన కాసేపు క్రికెట్ ఆడారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించే బాధ్యతను యువత తీసుకోవాలని కోరారు.

కేసీఆర్‌తోనే అన్ని వర్గాల్లో సంతోషం

కోదాడఅర్బన్: బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మినీ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ నయీం అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో అసోసియేషన్ కార్యదర్శి ఖాజా మోయినుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మందడపు శేషు, కార్యదర్శి షేక్ రఫీ, వి .వెంకటరత్నం, యువజన నాయకులు ఎండీ షాకీర్, షేక్ అనీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి



కోదాడ : కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ పార్టీ కోదాడ మండల ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి

కోదాడ : కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోదాడ మండల ఉపాధ్యక్షుడు అన్నెం అంజిరెడ్డితో పాటు రామలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వారి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో అరాచక పాలనకు తెరదించి, ప్రజాపాలనను అందించడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అన్నెం సంజీవరెడ్డి, వీరారెడ్డి, తుపాకుల గురవయ్య, రామయ్య, కన్నారెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు అండగా కాంగ్రెస్ పార్టీ..

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ఎంపీల సమస్యలను పరిష్కరించి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతి అన్నారు. ఆదివారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆవరణలో జరిగిన ఆర్ఎంపీలు, పీఎంపీల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, రామినేని శ్రీనివాసరావు, తురక ఉపేందర్, రాంబాబు, భుజంగరావు, వెంకన్నగౌడ్, వెంకటప్పయ్య, కాంతారావు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే మా మద్దతు : బీసీ సంక్షేమ సంఘం

బీసీల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తమ సంఘం మద్దతుగా నిలుస్తుందని ఆర్. కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం ప్రకటించింది. ఆదివారం కోదాడలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆ సంఘం నాయకులు శివ, మైలారాశెట్టి సైదయ్యలు పాల్గొని మాట్లాడారు. కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డిని బీసీలు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడేటి వెంకటేశ్వర్లు, అల్తాఫ్ హుస్సేన్, గుండు శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం, దేశంలోనూ కాంగ్రెస్‌దే విజయం

చిలుకూరు : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి అన్నారు. ఆదివారం చిలుకూరు మండలంలోని రామాపురం, ఆర్లెగూడెం, ఆర్‌సీనగర్, జానకీనగర్, దూదియాతండా, సీత్లాతండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీ షానాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ జనపనని జానకీకృష్ణారావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, హనుమంతరావు, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీడీపీ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చిరు వ్యాపారులు

కోదాడ : కోదాడలో పలువురు పండ్ల వ్యాపారస్తులు కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలకు చెక్ పెట్టి స్వేచ్ఛగా వ్యాపారం చేసుకొనే వీలు కల్పిస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. షమ్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఏర్నేని బాబు, భాస్కర్, అల్తాఫ్ హుస్సేన్, మునావర్, బాగ్దాద్, బాజాన్, పండ్ల వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు : రామాపురంలో ప్రచారం చేస్తున్న పద్మావతి, పక్కన ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ



కోదాడ : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పద్మావతిరెడ్డి, చందర్‌రావు

దళితుల అభివృద్ధికి పెద్దపీట వేస్తా

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో దళితుల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని హుజూర్‌నగర్ ఏఐఎఫ్‌బీ అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో దళిత రాజకీయ ఆత్మగౌరవ ఆత్మీయ సమ్మేళంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కుక్కుల వెంకన్న, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మి విస్తృత ప్రచారం

గరిడేపల్లి : మండలంలోని ఎల్బీనగర్, కోదండరాంపురం, రామచంద్రాపురం, పొనుగోడు, గానుగుబండ, కొండాయిగూడెం, సర్వారం, లక్ష్మీపురం, అబ్బిరెడ్డిగూడెం గ్రామాల్లో హుజూర్‌నగర్ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి ఆదివారం పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, సీపీఎం జిల్లా నాయకురాలు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు నందిపాటి మట్టయ్య, యానాల సోమయ్య, అంబటి భిక్షం, మండవ సైదులు, ఎస్‌కె మల్సూర్, బత్తిని రాములు, లక్ష్మీనరసింహ, చామకూరి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం



ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కుత్బుషాపురం గ్రామంలో గల శ్రీ సీతారామలింగేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఇరువంటి చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

నడిగూడెం : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ఎకలాస్‌ఖాన్‌పేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ దేవబత్తిని రమేష్ ప్రసాద్, నాయకులు అబ్బిరెడ్డి నాగిరెడ్డి, గుజ్జ ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రజెండా ఎగరడం ఖాయం

మునగాల : కోదాడలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు కొక్కిరేణి, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, బరాఖత్‌గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, నరసింహాపురం, కోదండరామాపురంలో ప్రచారం నిర్వహించారు. భూర్జువా, భూస్వామ్య పార్టీలను ఓడించాలని ప్రజలకు కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కోట రమేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బుర్రి శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, వెంకన్న, సైదులు, స్వరాజ్యం ఉన్నారు.

మల్లయ్యయాదవ్ వ్యాఖ్యలపై ఖండన

మునగాల : కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ శనివారం మండలంలోని కలకోవలో తన ఎన్నికల ప్రచారంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం తీవ్రంగా ఖండించింది. ఆదివారం కలకోవలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అనంతు గుర్వయ్య మాట్లాడుతూ గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ఉన్న ఊరచెరువులోని సంపదను అందరికి సమానంగా పంచుతానని, అందరికి చెరువులో సభ్యత్వం ఇప్పిస్తానని చెప్పి బొడ్రాయి సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని మల్లయ్యయాదవ్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో కూడా మల్లయ్యయాదవ్ గ్రామంలో అరాచక శక్తులను ప్రోత్సహించి అల్లకల్లోలం సృష్టించి పలువురిపై అక్రమ కేసులు బనాయించాడని ఆరోపించారు. మత్స్య సొసైటీ ఎన్నికలను పలుమార్లు తన అనుచరులతో అడ్డుకున్నాడని తెలిపారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మత్స్య సొసైటీ సంఘాలు ఏకమై ఈ ఎన్నికల్లో మల్లయ్యయాదవ్‌ను ఓడిస్తామన్నారు. సమావేశంలో మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు పాతకొట్ల లింగయ్య, కార్యదర్శి బుర్రి బాబు, సంఘం డైరెక్టర్లు కొంపెల్లి లింగయ్య, కొంపెల్లి అయ్యన్న, మండవ వెంకన్న పాల్గొన్నారు.



కలకోవలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుర్వయ్య

ఇందిరాగాంధీకి ఘన నివాళి

నూతనకల్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. దేశాభివృద్ధి కోసం ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆమె చివరి రక్తపు బొట్టు వరకు కూడా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడడం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణారెడ్డి, మహేశ్వరం చంద్రకళ, అంజయ్య, మంజుల, ఇమ్మారెడ్డి రాజబహదూర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

- హుజూర్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని హుజూర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్లకు చెందిన కోణతం చిన సత్యనారాయణరెడ్డి, పాలకవీడు మండలం శూన్యంపాడ్‌కు చెందిన రమావత్ భాస్కర్ నాయక్‌లు ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సైదిరెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శానంపూడి శేఖర్‌రెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన



మునగాలలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు, కళాజాత బృందం

మునగాల : మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలైన నరసింహులగూడెం, కలకోవలలో ఆదివారం రాత్రి ఎన్నికల నియమావళిపై పోలీసు కళాజాత బృందం, పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు కొనసాగించే విధంగా గ్రామప్రజలు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ, మునగాల సీఐ పర్యవేక్షణలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మునగాల స్టేషన్ ఏఎస్ఐ మల్సూర్ తెలిపారు. కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యాలయాన్ని ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి గ్రామంలో అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల బోస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎలక నరేందర్‌రెడ్డి, రేపాల ఎంపీటీసీ సొంపంగు మోహన్, నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ, సుంకర పిచ్చయ్య, నాగేశ్వరరావు, సతీష్, శివ, నరేష్, ప్రవీణ్, రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మునగాల : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం, ఎస్ఎంపేట గ్రామాల్లో పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎలక నరేందర్‌రెడ్డి, వేనేపల్లి వీరబాబు, కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల బోస్, కీత రమేష్, మైలార్‌శెట్టి నరేష్, దేవినేని రవి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, చెవుల ప్రభాకర్, మైక్ శ్రీను, జిల్లేపల్లి నాగి, జిల్లేపల్లి ఉపేందర్, వినయ్, సాయి పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్నదానం



కోదాడఅర్బన్ : అన్నదాన దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మునగాల : మండల కేంద్రం శివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 2400 మంది అయ్యప్ప మాలధారులు హాజరైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి కలకోవకు చెందిన కందిబండ శ్రీనివాసరావు– రమాదేవి దంపతులు, తాడువాయికు చెందిన వీరమల్ల సైదులు –వినోద దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జెల్లా పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.

అన్నదాన దాతలకు సత్కారం

కోదాడఅర్బన్ : కోదాడలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారులకు ఆదివారం దాతలు నోముల సత్యనారాయణ, నాగపార్వతి, రామకృష్ణ, కల్యాణి, పాలిశెట్టి నాగనర్సింహారావు, పద్మావతిల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి, సభ్యులు, మాలధారులు పాల్గొన్నారు.